క్లుప్తంగా

నేడు సోమరాజుపల్లిలో మంత్రి సురేష్ పర్యటన

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామంలో శనివారం పలు నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌బీకే హెల్త్ సెంటర్ ప్రారంభిస్తారన్నారు.

454 పొగాకు బేళ్ల కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శుక్రవారం జరిగిన వేలంలో 454 పొగాకు బేళ్ల కొనుగోలు జరిగాయి. చింతలపాలెం, దావగూడూరు గ్రామాలకి చేందిన రైతులు 504 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 454 కొనుగోలు జరిగగా, 50 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 231 కాగా, కనిష్ట ధర రూ. 221 పలకగా, సరాసరి రూ. 229. 67 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 21 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాస రావు తెలిపారు.

ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలి

- మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్
- టంగుటూరులో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయం ప్రారంభం


టంగుటూరులో మాట్లాడు డాక్టర్ ఆదిమూలపు సురేష్


మంత్రి సురేష్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన పిన్నిక శ్రీనివాసరావు

టంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే అస్త్రంలో ప్రతిపక్షాల గుండెల్లో గుణపాలు గుచ్చి, అవాకులు చవాకులు పలుకుతున్న వారికి బుద్ధి చెప్పాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. టంగుటూరులో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ రెండు రోజుల్లో వచ్చే వచ్చే అవకాశం ఉందని, నూతన కార్యాలయంలో రాత్రి, పగలు తేడా లేకుండా పని చేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ మన్నం అరుణకుమారి, ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, జిల్లా పార్టీ బీసీ సెల్ కార్యదర్శి తన్నీరు వీరనారాయణ, సొసైటీ డైరెక్టర్లు ఉప్పలపాటి నాగరాజు, పమిడి హరికృష్ణ, కురుగుంట్ల స్నేహలత, మండల వ్యవసాయ అధ్యక్షులు మల్లవరపు జయరామిరెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు, ఎంపీటీసీలు కొమ్ము ప్రభుదాసు, బొడ్డు వాసంతి, తదితరులు పాల్గొన్నారు.

పిన్నికను మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి సురేష్

జరుగుమల్లి: సంక్షేమం, అభివృద్ధి జరుగాలంటే మరోసారి జగనన్నను ముఖ్య మంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. పంగులూరివారిపాలెం లోని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పిన్నిక శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిశారు. జగనన్న మరోసారి ప్రజలకు సేవ చేసే అవకాశం రావాలన్నారు. అనంతరం పచ్చాకు కూలీలతో మమేకం అయి పచ్చాకు కర్రలు అల్లి కూలీలను ఉత్సాహ పరచారు. పలు విభాగాల నేతలు బత్తిన మనోహర్, దుంపా అనిల్ కుమార్ రెడ్డి, కొండూరి ప్రశాంత రెడ్డి, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు, సర్పంచ్ చెన్నారెడ్డి రామ్మూర్తి, వేల్పుల హరిబాబు, పల్లా అనూరాధ, చుండి శ్రీనివాసరావు, చుండూరి సురేష్, కొర్రకూటి వెంకటేశ్వర్లు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటుతో ప్రజాస్వామ్య పరిరక్షణ


హనుమంతునిపాడు: ఓటు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


పామూరు: ర్యాలీ చేస్తున్న ఉపాధి, ఎంపీడీవో కార్యాలయ, వైద్య సిబ్బంది


కొండపిలో ఓటు అవగాహన ర్యాలీ

హనుమంతునిపాడు: మండలంలో శుక్రవారం ఓటరు అవగాహన కార్యక్రమం నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. అధికారులు ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ గాయం సావిత్రి, ఎంపీడీఓ కె.లలిత, ఏఓ క్రిష్టారావు, ఏపీఓ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మహిళా సంఘ అధ్యక్షురాలు కాస్తల బేబి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుప్రసాదు, మధుసూదన్‌రెడ్డి, బాలాజీ, రాజు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: ఓటు ఆవశ్యత గుర్తెరిగి ఓటర్లంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈఓపీఆర్‌డీ కేవీఎల్ శ్రీనివాసరావు, డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంవద్ద నుంచి ఓటు ఆవశ్యతపై ఈవోపీఆర్‌డీ, కేవీఎల్ శ్రీనివాసరావు, ఏపీఓ బి.మాల్యాద్రిల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వికలాంగులు, ప్రత్యేక పరిస్థితులవారు కూడా ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. డాక్టర్లు ఎ.రవళి ప్రియాంక, డాక్టర్ హేమసుధ, యస్.బ్రహ్మానందం, సునీత, మౌనికారెడ్డి, షేక్.నాయబ్‌రసూల్, స్రవంతి, ఏవీఎల్ సుచరిత పాల్గొన్నారు.

పీసీపల్లి: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీఓ ఏవీ సుబ్బారావు తెలిపారు. శుక్రవారం కలెక్టర్, మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు మండలంలో ఓటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం మారాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఓ సుబ్బారావు, పరిపాలనాధికారి డీవీ రమణారెడ్డి, సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొండపి (మర్రిపూడి): ఓటు హక్కు ఉన్న ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య బద్ధంగా నాయకులను ఎన్నుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని కొండపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ. కుమార్ అన్నారు. కొండపి మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంప్లెక్స్ సముదాయం నుంచి కామేపల్లి రోడ్డు వరకు ఓటుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ నాగమణి, ఎంఈఓ సురేఖ, రామారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు


క్రిస్టియన్‌పాలెంలో టీడీపీవారిని పార్టీలో చేర్చుకుంటున్న ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్


పామూరు: వైఎస్సార్‌సీపీలో చేర్చుకుంటున్న ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్

పీసీపల్లి: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కనిగిరి నియోజకవర్గ నూతన ఇన్‌చార్జి దద్దాల నారాయణ ప్రకటించినప్పటి నుంచి వైఎస్సార్సీపీలోకి చేరికలు జోరందుకున్నాయి. శుక్రవారం మండల పరిధిలోని నేలపాటి పల్లి ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాలకు ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం దద్దాలను చర్చి పాస్టర్లు ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. దద్దాల మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన రామ రాజ్యం అన్నారు. ఎంపీపీ అత్యాల జఫన్య, పలు విభాగాల నేతలు బొర్రారెడ్డి, పోలు జయరామిరెడ్డి, ఓకేరెడ్డి, యర్రంరెడ్డి మోహన్ రెడ్డి, మూలె నారాయణరెడ్డి, సర్పంచ్ మూలె రాజశేఖర్, అలవల నరసింహారెడ్డి, మోహన్, భాస్కర్, నరేంద్ర చౌదరి, మహేష్ నాగ్, బత్తుల అంజయ్య, కోంద్రు నరసింహారావు, వెలిది సాంబయ్య, నరాల కొండారెడ్డి, కటికల వెంకటరత్నం ,వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, నేలపాటి చినకొండయ్య, కిషోర్, బద్దెపూడి యేసయ్య, నేలపాటి కొండయ్య, జక్రయ్య, ఆంథోని, పిట్ట కొండయ్య, జీవయ్య, కొండయ్య, అశోక్, చిన్న, మహేష్ ఉన్నారు.

నర్సమందాపురంలో 20 కుటుంబాలు

వెలిగండ్ల: మండలంలోని నర్సమందాపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో శుక్రవారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరాయి. నాయకులు చిలకల నారాయణ రెడ్డి, ఉండేల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఆహ్వానించారు. మాజీ ఎంపీటీసీ చింతగుంట్ల నాగమ్మ, చింతగుంట్ల నాగయ్య, చింతగుంట్ల గురవయ్య, ఉండేల పెద్ద ఓబయ్య, ఉండేల చిన్న ఓబయ్య, మద్యన పోయిన తెల్లయ్య, దుగ్గినపల్లి సుధాకర్, దుగ్గినపల్లి యేసమ్మ, చింతగుంట్ల ఏసు, చింతటగుంట్ల ప్రకాశం, చింతగుంట్ల పీటర్ తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభించిన దద్దాల

పీసీపల్లి: స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య ఆధ్వర్యంలో నిర్మించిన వైఎస్సార్ భవన్‌ను దద్దాల నారాయణ, కనిగిరి ఎన్నికల పరిశీలకుడు, ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెర్వు సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. దద్దాల మాట్లాడుతూ సామాన్యుడినైన తనకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు సేవచేసుకునే భాగ్యం కల్పించారన్నారు. వైఎస్సార్ భవన్ నిర్మాణానికి కృషి చేసిన బత్తుల అంజయ్య అభినందనీయులన్నారు.

పోరాటపటిమ కలిగిన నాయకుడు దద్దాల

పీసీపల్లి: ప్రజాసమస్యల పరిష్కారం కోసం అవసరమైతే పోరాటం చేసే సత్తా నాయకుడు దద్దాల నారాయణ యాదవ్ అని ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, కనిగిరి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చింతల చెర్వు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వైఎస్సార్ భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలపై నమ్మకంతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దద్దాలను గెలిపించే బాధ్యత మనపై ఉంచారని, ఆ నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలన్నారు.

ఫ్లోరైడ్ రహిత పీసీపల్లిగా తీర్చిదిద్దుతా..

మండలంలోని చాలా మంది కిడ్నీ వాధులకు గురౌతున్నారని దద్దాల అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి తీసుకొచ్చి ఫ్లోరైడ్ రహిత పీసీపల్లిగా తీర్చిదిద్దుతానన్నారు.

కలగా మిగిలిన పాలేటిపల్లి ప్రాజెక్టుకు కాలువలు తవ్వించి సాగు, తాగునీరందించేందుకు సత్వరమే చర్యలు ప్రారంభిస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ అత్యాల జఫన్య, కన్వీనర్ బొర్రారెడ్డి, సొసైటీ చైర్మన్ పోలు జయరామిరెడ్డి, ఓకేరెడ్డి, యర్రంరెడ్డి మోహన్ రెడ్డి, ముద్దపాడు ఎంపీటీసీ మూలె నారాయణరెడ్డి, సర్పంచ్ మూలె రాజశేఖర్, అలవల నరసింహారెడ్డి, మోహన్, భాస్కర్, నరేంద్ర చౌదరి, మహేష్ నాగ్, మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య, మాజీ జెడ్పీటీసీ కోంద్రు నరసింహరావు, వెలిది సాంబయ్య, నరాల కొండారెడ్డి, కటికల వెంకటరత్నం , వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి తదితరులున్నారు.

బుక్కాపురంలో 52 కుటుంబాలు చేరిక

పామూరు: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. బుక్కాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని క్రిస్టియన్‌పాలేనికి చెందిన 34 కుటుంబాలవారు, ఎస్సీ కాలనీకి చెందిన 18 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం రాత్రి ఆయా కాలనీల్లో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, కటికాల వెంకటరత్నం, పందిటి దానమయ్య, గురవయ్య, దేవదానం, పెదవెంగయ్య, మాజీ సర్పంచ్ దానియేలు ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. పలు విభాగాల నేతలు కల్లూరి రామిరెడ్డి, కందుల శ్రీనివాసరెడ్డి, జే.గోవిందయ్య, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, యం.అనంత రెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్.చాంద్‌బాషా, షేక్ గయాజ్, కోలనీడి గోవిందయ్య, ఇప్పర్ల సుబ్బారావు, బాలవెంగయ్య, జొన్నలగడ్డ శ్రీరాములు, బాలయ్య, ఆనందం, సూరిపోగు మాల్యాద్రి, ఇర్రి కృష్ణారెడ్డి, తాళ్లూరి గోవిందయ్య, కోలనీటి వెంగళరావు, యరజాల వెంకటస్వామి, కొమ్ము అంజయ్య, పలువురు పాల్గొన్నారు.


పీసీపల్లి: వైసీపీ కండువాకప్పి పార్టీ లోకి ఆహ్వానిస్తున్న దద్దాల


పీసీపల్లి: దద్దాల, చింతలచెర్వులను ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రజలు


నర్సమందాపురంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు


ప్రచారం నిర్వహిస్తున్న చైర్మన్ గఫార్, వైఎం.సరిత

కనిగిరి రూరల్: పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే.అబ్దుల్ గఫార్ అన్నారు.15వ వార్డు నక్కతిప్పలో స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్.మాణిక్యరావు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి వైఎస్సార్ సీపీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పలు విభాగాల నేతలు వైఎం. సరితా ప్రసాద్‌రెడ్డి, పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్.మాణిక్యరావు, చింతం శ్రీను, గూడూరు అబ్రహంలింకన్, షేక్.ఖాజావలి, కౌన్సిలర్ పెన్నా ఏడుకొండలు, దాసరి మురళి, దేవరాజ్, శ్రీరాం సతీష్, టౌన్ యూత్ అధ్యక్షుడు షేక్.నాయబ్‌రసూల్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సదానందం, లాయర్ ఫయాజ్, నాలి వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాషా, రామసుబ్బారెడ్డి, వెంకట్రావు, జిలాని, ఉడుముల లక్ష్మి నారాయణరెడ్డి, కనమర్లపూడి లక్ష్మి, నాగమణి, ఇండ్ల భవాని, భాగ్యమ్మ, ఎస్కే ఖాజా, గృహసారథులు పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం


మర్రిపూడి-గుడిసె దగ్ధమైన దృశ్యం

మర్రిపూడి: ప్రమాదవశాత్తు పూరిగుడిసె దగ్ధమైన సంఘటన మండలంలోని అంకెపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన మొలక ఓబులేసు గుడిశెలో గుడ్డలతో పాటు వస్తువులు తగలబడ్డాయి. వీఆర్‌ఓ కృష్ణారావు సంఘటన వివరాలు నమోదు చేసుకున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం


మాట్లాడుతున్న ఎంపీపీ గాయం సావిత్రి

హనుమంతునిపాడు: రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికంగా అభివృ ద్ధి సాధించాలన్న లక్ష్యంతోనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల్లో అక్క చెల్లెమ్మలకి పెద్ద పీట వేశారని ఎంపీపీ గాయం సావిత్రి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వెలుగు కార్యాలయం వద్ద వైఎస్సార్ చేయూత నాలుగో విడత చెక్కు పంపిణీ సంబరాల కార్యక్రమంలో మాట్లాడారు. 1396 మంది లబ్ధిదారులకు రూ. 2.63 కోట్లు విడుదలైనట్లు చెప్పారు. పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదం అయిన వెలుగొండ ప్రాజెక్టును జగనన్న పూర్తి చేసి జాతికి అంకితం చేశారన్నారు. కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఒంగోలు పార్ల మెంట్ అభ్యర్థిగా చేగిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పలు విభాగాల నేతలు, ప్రజా ప్రతినిధులు వేశపోగు గురుప్రసాదు, శ్యామల సాంబిరెడ్డి, రుద్రపాటు శోభ, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మద్ది తిరుపతయ్య, ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ కత్తిరాజారావు, కస్తాల బేబి, ఎంపీడీఓ కె.లలిత, ఏరియా కోఆర్డినేటర్ కత్తి కల్యాణ్, ఏపీఎం నారాయణ, మండల మహిళా సమఖ్య అధ్యక్షురాలు మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు

సింగరాయకొండ(మర్రిపూడి): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నిరుపేద ప్రజలకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్యం అందించటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేపట్టిన వినూత్న కార్యక్రమం అని గ్రామ పంచాయతీ సర్పంచ్ సైకం చంద్రోశేఖరరావు అన్నారు. సింగరాయకొండ మండలంలోని పాకల-1 గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ కె. ధీరేంధర్ కుమార్ మాట్లాడారు. డాక్టర్ వంశీధర్, చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ కృష్ణకావ్య, కిరణ్, ఎస్. వంశీధర్, ఎంఎ రాజ్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో పేదలందరికీ మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని డాక్టర్ యం.విజయ్‌కుమార్, డాక్టర్ ఎ.రవళిప్రియాంక అన్నారు. పామూరులోని 4వ సచివాలయం పరిధిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దఫా వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. డాక్టర్ యం.విజయ్‌కుమాతర్, డాక్టర్ గద్దే హేమసుధ, డాక్టర్ ఎ.రవళిప్రియాంక, డాక్టర్ భరత్‌లు 511 మందికి సాధారణ, దీర్ఘకాలిక వ్యాధులు, కంటి సంబంధిత సమస్యలకు పరీక్షలు నిర్వహించి అనంతరం పేషెంట్లకు మందులు పంపిణీ చేశారు. పీఎస్ పారా మురళి, హెచ్‌ఈవో యస్.బ్రహ్మానందం ఎంఎల్‌హెచ్‌పీ పి.దివ్య, కె.సునీత, డీఈఓ రాజమోహన్‌రావు, మౌనికారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

హనుమంతునిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదలకు వరమని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత హనుమంతాపురం సచివాలయ పరిధిలో జరిగింది. ఎంపీటీసీ సభ్యుడు తిరుపత రెడ్డి, వైద్యులు సందీప్, భాను తేజస్వీ, హెచ్‌ఎం పద్మావతి తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీ సింగరాయకొండ మహిళా అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి

ఒంగోలు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగరాయకొండ మహిళా అధ్యక్షురాలిగా ముద్రగడ్డ భాగ్యలక్ష్మిని నియమిస్తూ వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు ఈ నియామకం చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు

టంగుటూరు: ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలని ఎంఈఓ - 2 బాలాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.

ముస్లింలు వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలి


నాగులవరంలో మైనారిటీసెల్ బుజ్జి, నాయకులు

సీఎస్‌పురం (పామూరు): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముస్లింలు వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని సి.నాగులవరం లోని ముస్లిం సోదరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకుందామని వివరించారు. కార్యక్రమంలో మోరం మొరార్జి, పాల్గొన్నారు.

మహిళపై దాడి

పీసీపల్లి: మహిళపై దాడి చేసిన ఘటనలో బాధితురాలి ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. మురుగమ్మికి చెందిన లెక్కల మణికంఠారెడ్డి, లెక్కల శబరికంఠారెడ్డి, లెక్కల చలమారెడ్డి, లెక్కల కల్యాణ్ రెడ్డి, లెక్కల చంటిరెడ్డి అనుమతి లేకుండా లెక్కల మల్లేశ్వరి ఇంటిలో ప్రవేశించి వ్యక్తిగత కారణాలతో దాడి చేశారు. గాయాలపాలైన మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ముగిసిన జాలర్ల నైపుణ్యత పరీక్షలు

పామూరు: మండలంలోని నుచ్చుపాద ఫిషరీస్ సొసైటీలో జాలర్లుగా సభ్యత్వం పొందేందుకు అర్హతకోసం గత 5 రోజులుగా నిర్వహిస్తున్న ఐదు రకాల ప్రావీణ్యతా పరీక్షలు ముగిశాయి. గురువారం జిల్లా ఫిషరీస్ ఒంగోలు ఏడీ అత్తోట ఉషాకిరణ్, అబ్జర్వర్ ఫిషరీస్ కావలి నుంచి ఎస్.శ్రీనివాసులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. కనిగిరి సబ్‌డివిజన్ కోఆపరేటివ్ ఆఫీసర్ కరుణాకర్, కనిగిరి ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్ జి.రాము, పోలు శ్రీనివాసరెడ్డి, ఒగూరి ఏడుకొండలు, పొట్లూరి లక్ష్మయ్య, ఓగూరి నరసింహారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు


మంత్రి సురేష్ సమక్షంలో చేరిన 13 టీడీపీ కుటుంబాలు

జరుగుమల్లి: సంక్షేమం అభివృద్ధి పట్ల తాము ఆకర్షితులమై.. వైఎస్సార్ సీపీలో చేరినట్లు వావిలేటిపాడు గ్రామానికి చెందిన 13 టీడీపీ కుటుంబాల వారు తెలిపారు. జరుగుమల్లి మండల అధ్యక్షుడు బత్తిన మనోహర్, రూబేన్ ఆధ్వర్యంలో తమ గ్రామానికి చెందిన 13 కుటుంబాల వారికి సురేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. పార్టీలో చేరిన వారిలో.. బిరుదుల రాజేష్, మెలక అబ్రహాం, బుల్లా కృష్ణయ్య, ఇత్తడి కోటేశ్వరరావు, రావినూతల వినోద్, బుల్ల అయ్యన్న, ఆదిపోగు ఇర్మియా, రావినూతల మహేష్, చుండి వందనం, గుంటే రాఘవేంద్ర, మెలక జ్యోతి కుమార్, నల్లమోతు మహేష్‌లు ఉన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత


బీమా నగదు అందజేస్తున్న నాయకులు, సచివాలయ సిబ్బంది

పామూరు: మండల కేంద్రమైన పామూరు ఎర్రచేలు 3వ వీధికి చెందిన నెట్టూరి రమణమ్మ (46) గురువారం క్యాన్సర్ వ్యాధితో మృతిచెందింది. మృతురాలు వైఎస్సార్ బీమాలో సభ్యురాలు కావడంతో కుటుంబసభ్యులకు శుక్రవారం పార్టీ యూత్ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్, వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్.ఖాజాషరీఫ్, పీఎస్ బ్రహ్మయ్య బీమా నగదును మృతురాలి కుమార్తె నెట్టూరి సునీతకు అందజేశారు.

చీరలు, మొక్కల పంపిణీ

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ అప్పాపురం ఎస్టీ కాలనీలో శుక్రవారం సాయంత్రం అమ్మ ఒడి లబ్ధిదారులకు చీరెలు, మామిడిమొక్కలను వైఎస్సార్ సీపీ సీనియర్ మైనారిటీ నాయకులు ఆర్థిక సహకారంతో పంపిణీ చేశారు. సలీంబాషా మాట్లాడుతూ అమ్మ ఒడి పథకం ద్వారా లబ్ధి పొందుతున్న తల్లులు 40 మందికి చీరెలు, వారి పిల్లలకు మామిడి మొక్కలు పంపిణీ చేశారు. పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, షేక్ గౌస్ బాషా, పొన్నం గోపాలరావు, కత్తి ప్రసాద్, శ్రీనివాసులరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా


తూర్పునాయుడుపాలెం వద్ద బోల్తాపడిన లారీ

టంగుటూరు: లారీ టైరు పగిలి లారీ బోల్తా పడిన సంఘన తూర్పునాయుడుపాలెం సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మెరకు ఫ్యాన్సీ సరుకుతో లారీ కలకత్తా నుంచి తమిళనాడు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొనగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఫెన్సింగు దాటిన తిరగపడింది, డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి,

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, టంగుటూరు గ్రామ నివాసి అయిన **బీనీడి వెంకట నరసయ్య** కుమారుడు **బీనీడి ఉదయ్ కుమార్** అను వారు మాకు ఇచ్చిన వివరముల మేరకు యావన్మందికి తెలియజేయునది.

దిగువ షెడ్యూలు ఆస్తిని **సముద్రాల చినఆదిమూర్తి** కుమారుడు **వెంకట సుబ్బారామయ్య** వద్ద నుంచి మా క్లయింటు తల్లి గారైన **బీనీడి వెంకట నరసయ్య భార్య తులశమ్మ** రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.5338/1992 ద్వారా కొనుగోలు చేసియున్నారు. తదుపరి **బీనీడి తులశమ్మ** తన స్థిర, చరాస్తులు తన కుమారుడైన **బీనీడి ఉదయ్‌కుమార్‌**కు చెందులాగున తేది:18/07/ 1998న అన్-రిజిస్టర్డ్ వీలునామా వ్రాయించి ఇచ్చియున్నారు. తదుపరి మా క్లయింటు తల్లిదండ్రులైన **బీనీడి తులశమ్మ, బీనీడి వెంకట నర్సయ్యల** మరణానంతరం షెడ్యూలు ఆస్తి పైన పేర్కొన్న వీలునామా ద్వారా మా క్లయింటుకు సంక్రమించి, అతని స్వాధీనంలో ఉన్నది. తదుపరి మా క్లయింటు ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్.డి.ఒ. వద్ద నుంచి సర్వే నెం.765/2బి2లో య.3-07 సెంట్లకు గాను ల్యాండ్ కన్వర్షన్ ప్రొసీడింగ్స్ తీసుకొని యున్నారు. ప్రస్తుతం మా క్లయింటు సదరు షెడ్యూలు ఆస్తిపై బ్యాంకు నుండి తనఖా లోను తీసుకొనుచున్నారు. కావున బీనీడి తులశమ్మ కొనుగోలును గురించి గానీ, పైన పేర్కొన్న అన్-రిజిస్టర్డ్ వీలునామా గురించి గానీ, మా క్లయింటు తీసుకొనబోవు లోను గురించి గానీ ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ రోజు నుండి 7 రోజుల లోపు తమ అభ్యంతరములను వ్రాత పూర్వకముగా తగు ఆధారములతో మాకు తెలుపుగలరు. లేనియెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి మా క్లయింటు షెడ్యూలు ఆస్తిపై లోను తీసుకోనెదరని తెలియజేయడమైనది. తదుపరి వచ్చు అభ్యంతరములు మా క్లయింటును గానీ, బ్యాంకు వారిని గానీ బద్ధపరచజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలు : ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, టంగుటూరు గ్రామ పంచాయితీ, టంగుటూరు గ్రామ పట్టా నెం.2407రు దాఖలా సర్వే నెం.765రు య.13-10 సెంట్లలో నాకు హక్కు గల య.3-12 సెంట్ల భూమికి **హద్దులు : తూర్పు :** బీనీడి వెంకట నర్సయ్య తాలూకు భూమి, **దక్షిణం :** సర్కారు వారి డొంక, **పడమర :** ట్రంకు రోడ్డు, **ఉత్తరం :** బీనీడి వెంకట నర్సయ్య తాలూకు భూమి. ఈ హద్దులలోని య.3-12 సెంట్ల భూమి.

తేది: 15-03-2024

బొజ్జా సురేంద్ర చక్రవర్తి, కుమ్మరకుంట సుమతి
అడ్వకేట్స్, దేవుడు చెఱువు, ఒంగోలు.
సెల్ : 9848440105